ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
క్యాబినెట్ 249 సెం.మీ. వరకు సెం.మీ. రు 4-00
కంట్రాక్ట్ 250 సెం.మీ. 13 నెలలకు 3-00
సింగిల్, డబుల్, కాలమ్ టేబుళ్లు „ 5-00
సింగిల్ అడ్వర్టైజ్‌మెంట్స్ సెం.మీ. రు. 4-00
క్లాసిఫైడ్: క్యాబినెట్ రు 30/-
కంట్రాక్ట్ 120 క్లాసిఫైడ్స్ - 12 నెలలు రు. 25/-
(సరిగ్గా 10% అదనం)
వివరాలకు:- అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

శ్రీ వెంకటరమణ ఔషధాలయము
శ్వేతప్రదరము-రక్తప్రదరము-జిహ్వపుళలకు
నమ్మకంగా చికిత్స పొందండి
డాక్టర్ శ్రీమతి బి. అసూయాదేవి
(గవర్నమెంట్ రిజిస్టర్డ్)
1-8-7/3, చిక్కడపల్లి, హైదరాబాదు.
సమయము: ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు
సాయంత్రము 6 నుంచి రాత్రి 8 వరకు
(B.A.P.)

సంపుటి 12 : సంచిక 69 * సికిందరాబాద్ 10—12—1971 శుక్రవారం * 6 పేజీలు : 16 పైసలు

ఢాకా అగ్రశ్రేణులలోని పాక్‌దళాలతిరోగతి

రంగపూర్, దినాజ్‌పూర్ పతనానికి ఆసన్నం

బంగ్లా రేవులలోని శత్రునౌకలపై దాడి: చాంద్‌పూర్ విముక్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 9

ఢాకా అగ్రశ్రేణుల నుండి పాకిస్తాన్ సైనికులు నగరంలోనికి తిరోగమిస్తున్నారు. భారత దళాలు వేగంగా ముందుకు వస్తున్న కొలది శతఘ్నుల కాల్పుల ధ్వనులు మరింత స్పుటంగా వినవస్తున్నాయని ఢాకా నుండి యు. పి. ఐ. వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

మన దళాలు, ముక్తివాహిని బలాలు ఢాకా చేరడానికి ఇక మేఘ్నా నదిని, మరో రెండు నయంను దాటడమే జరగవలసి ఉంది బంగ్లాదేశ్ గగన మండలంపై తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించిన మన వైమానిక దళం పాకిస్తానీ సైనికులను చెరవేస్తున్న నూరు నౌకలు పడవలను ముంచివేసాయి.

500 మంది పాక్ సైనికులు ఉన్న నౌకపై మన విమానాలు బాంబులు వేయగా నౌక నుండి అగ్నిజ్వాలలు చెలరేగాయి నౌకలోని పాక్ సైనికులు ఏమైనదీ తెలియలేదు

దాడికి సిద్ధమైన దళాలు మేఘ్నా నదీ తీరం చేరుకున్నాయి

ఢాకా విమానాశ్రయాన్ని పాక్ ఆక్రమిత సేనలు మరమ్మతులేసి విదేశీయులను పంపివేయడానికి వీలుగా 24 గంటలసేపు బాంబులదాడిని నిలిపివేస్తున్నట్లు నేడు భారత అధికారి ప్రకటించారు

పాకిస్తాన్ సైనికులను చేరవేస్తున్న నూరు నౌకలు, స్టీమర్లు గన్ బోట్లు మోటారులోన్చులను గత 24 గంటలలో మన విమానాలు బాంబులువేసి ముంచివేసాయి.

ఖుల్నా జిల్లాకు 254 మీటర్ల దూరంలో మవనేసలు ఉన్నట్టు అర్ధరాత్రి దాటిన తర్వాత అందిన వార్తలు తెలుస్తున్నది

మన దళాలు లాండ్‌పూర్ అనే రేవు పట్టణాన్ని విముక్తం చేసాయని తూర్పు ముఖం నౌకాదళాధికారి లఫ్టినెంట్ జనరల్ జగజీత్‌సింగ్ అరోరా నేటి సాయంత్రం ప్రకటించారు

బాన్మాఖబారియానుండి భైరవబజార్‌కు తరలివెడుతున్న మన సైన్యాలు మార్గమధ్యంలో ఆగుగజ్ నుండి కూడ ముప్పేట దాడి చేసాయని ఆయన చెప్పారు

నేడు విముక్తమైన ప్రాంతాలలో జోరాత్‌గంజ్ కూడా ఉన్నది

కుటకకు సమీపంలోని ప్రదేశ్ రేవు నుండి విశ్వాన భారత నౌకలు స్వాధీనం చేసుకున్న శత్రునౌకను విశాఖపట్టానికి పంపించుకు వస్తున్నారని అధికార సమాచారం వల్ల తెలిసింది.

ఎట్టి జాప్యాలు జరుపకుండా మన్నూరు విమాన కేంద్రాన్ని ఇటలోస్టోటనుండి భారత సైనికులు వశపరచుకున్నారు శత్రు సైనికులు ఆయుధాలు వదిలి పలాయనం తీసుకుని అని ఖుల్నా వైపు పరుగు తీసారు

కుస్తియా వైపు పురోగమిస్తున్న మన దళాలు పార్టీ పని వంతన చేరుకున్నాయి

మైనమతి కంటోన్మెంట్‌లో ఉన్న పాకిస్తాన్ సైనికులను మనదళాలు చుట్టుముట్టి ఉన్నాయని ఢాకా నుండి అరోరా ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

పశ్చిమరంగంలో మున్నా పరితాలి నది తూర్పు తీరాన మగిలి ఉన్న ఒకే ఒక పాకిస్తానీ చౌకీ కూడా ఇప్పుడు మన దళాలకు స్వాధీనమైనది మన అగ్రగామి దళాలు నదిని దాటి వెళ్లి కుడి వైపు కవరం ఏర్పాటు చేసాయి

యీ కొండను స్వాధీనపరచడం కోవ పంపల "లే" వెళ్లేరోడ్డు సంపూర్ణంగా మన అధీనంలోకి వచ్చినది

కాలిక్ ప్రాంతంలో 1971 సంవత్సరం యుద్ధంలో మొదటగానే మన దళాలు 4000 అడుగుల ఎత్తున ఉన్న ఒక గిట్టను స్వాధీనం చేసుకున్నాయి అందులోని "లే" పట్టణానికి పోకోరోడ్డు ఈ పర్వత ప్రాంతాలకి సమీపంలోనే ఉన్నది

నౌకాదళ పశ్చిమ విభాగంవారు పశ్చిమ పాకిస్తాన్ తీరప్రాంత స్థావరాలపై దాడి జరిపారు

కరాచీ మొదలైన రేవులలో దాడికి సిద్ధపడుతున్న పాకిస్తాన్ నౌకలు కొన్నింటిపై మన దళాలు సాహసోపేతంగా దాడి చేసి తీవ్రనష్టాలు కలిగించాయి

అందులోని పోరు ప్రాంతాలపై మన విమానాలు దాడి చేసాయనే వార్త నిజమైనదని ఇక శత్రువులు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్న అబద్ధ కల్పనలు అని అధికార వర్గీకృతి ఒకరు తెలియజేసారు

జగజీవన్‌రామ్ ప్రకటన

అన్నూర్, నిల్ఫామారీ, కొడిల్లా మండలాలలో పాక్ ఆక్రమణ సేనలను సమర్థవంతంగా నిర్మూలించి మన సైన్యాలు ఇప్పుడు పద్మ మేఘ్నా జమున (బ్రహ్మపుత్ర) నదుల కరువెంబడి ఉన్న ప్రాంతాలను ఆక్రమించినవి

బంగ్లాదేశ్ అయిదవ ప్రాంతంలోని రంగపూర్ ఉత్తరదినాజ్‌పూర్‌ల పతనం ఖరారు అయినదనీ సమీపించుచున్నదనీ పోరాటాన్ని పాకిస్తానీ బలాలు ఆదివారాలు అటూ పలాయనం చిత్తగిస్తున్నాయనీ రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు

పాకిస్తాన్ దళాలు తప్పనిసరిఅయి మన బోరాదళాలనివిచ్చిన యుద్ధంలో మన బలాల పురోగతిని వివరిస్తూ అయన

(మిగతా 2వ పేజీలో)



కూలిపోయిన పాక్ బాంబర్‌జెట్ విమాన శిథిలాలు

మదురై సమీపాన విమాన ప్రమాదంలో 14 మంది మృతి

మదురై, డిసెంబర్ 9 (యు.ఎన్.ఐ.)

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఆవ్రో విమానం 27 మంది ప్రయాణీకులు, నలుగురు సిబ్బందితోనేడు మదురై జిల్లాలోని చిన్నపట్టణమైన మేలూరు వద్ద కుప్పకూలి పూర్తిగా దగ్ధమైంది. అక్కడి అధికారులకు తెలియలేదని వార్తలు మరణించినట్లు అనుమానిస్తున్నామని మన్నదానులో ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధి నేటిరాత్రి చెప్పారు.

ఇద్దరు వ్యక్తులు మాత్రం గాయాలు లేకుండా బ్రతికి బైటపడ్డారనీ వది పదిహేను మందిని మేలూరులో ఆస్పత్రిలో చికిత్సకు చేర్చారని ఎయిర్‌లైన్స్ అధికారులు చెప్పారు

విమానం నేలకూలుతున్నదని పోలీసు కార్యాలయానికి అందిన సమాచారాలు అందుతున్నాయి.

కొచ్చిన్‌లో బయలుదేరిన ఈ విమానం బ్రిడ్జ్ మధురై మీదుగా మదురైకు చేరవలసినది

మదురైనుండి మెట్టుపాలయానికి దాన్ని నడుపుతున్న స్థలానికి పంపారు

గాయపడినవారి కోసం, వైద్యబృందాలకోసం సంప్రదించడానికిగాను సహాయక బృందాలు ప్రమాదస్థలికి వెళ్ళాయి.

విమానంలోని ప్రయాణీకులలో తమిళనాడు-కేరళ సబ్‌రీజియా సెక్రటరీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.పి.ఎస్ గిండీ ఒకరు

ఇలాగ సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి కౌన్సిల్ సమావేశంలో విమాన సంఘటన సంఘటనగురించి తెలియజేశారు

దిన్నమనూరు మదురైకి ఆగ్నేయదిశలో 48 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది

సహాయం పెంచాలని ఢిల్లీకి బంగ్లాప్రధాని తాజుద్దీన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ డిసెంబర్ 9 (పి.టి.ఐ. యు.ఎన్.ఐ.)

బంగ్లాదేశ్ పరిస్థితిని గురించి, ఆక్రమిత ప్రాంతాల విమోచనలో తోడ్పడు తున్నందుకు భారత ప్రభుత్వాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని ఉద్దేశించి ప్రకటనిస్తూ బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ అహమద్ నిన్న ఒకసందేశం పంపారు

భారతసాయుధ దళాలకు బంగ్లా ప్రజలు పతాకాలు అయాచితంగా ఇచ్చిన మన సాగతాన్ని ఒట్టిమాసే తమ బాధలు అతత్వంలో తొలగిపోతాయన్న సంతృప్తి కలగడుతున్నదని పేర్కొన్నారు.

అదుచేత పాకిస్తానీ దురాక్రమణదారులను నామరూపాలు లేకుండానే త్వరలో స్వేచ్ఛాభారతీయులు పీల్చడానికి మా యువకులు ముందంజవేసి సాగిస్తున్న పోరాటంలో మీ సహాయాన్ని ఎడతెగకుండా పంపవలసినదిగా కోరుతున్నానని అయన వారు

(మిగతా 4వ పేజీలో)

పెకింగ్‌లో విందు నుండి భారతదౌత్య అధికారి వాకౌట్

న్యూఢిల్లీ డిసెంబర్ 9 (యు.ఎన్.ఐ.)

నేడు పెకింగ్‌లో జరిగిన ఒక విందులో పనంగినూ దైనా ఆల్కాలిక విదేశాంగ శాఖమంత్రి చివిసింగ్-పి పాకిస్తాన్ విశారద దేశం సాయుధ దురాక్రమణ జరిపినదని ఆరోపించడంతో విందునుండి మనదౌత్యాధికారి బి మిశ్రా వాకౌట్ చేసారు

పశ్చిమ రైల్వేలో 15 రైళ్ల రాకపోకలరద్దు

బొంబాయి డిసెంబర్ 9 (యు.ఎన్.ఐ.)

అత్యవసర పరిస్థితివల్ల ఉత్పన్నమైన పరిణామాల దృష్ట్యా పశ్చిమ రైల్వే 14 పాసింజర్ రైళ్ళ రాకపోకలను శీఘ్రగతి నుండి తాత్కాలికంగా రద్దు చేసింది

పశ్చిమ ఎక్స్‌ప్రెస్ రాకపోకలను ఈ నెల 11 నుండి రద్దు చేస్తారు

కలకత్తా-హైదరాబాద్ మధ్య విమానాల రాకపోకలు రద్దు

హైదరాబాద్ డిసెంబర్ 9 (యు.ఎన్.ఐ.)

హైదరాబాద్-విశాఖపట్నం-భువనేశ్వర్ కలకత్తాల మధ్య విమానాల రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేశారు

కలకత్తా నుండి అన్ని విమానాల రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిసింది

నేడు కలకత్తా నుండి గాని హైదరాబాద్ నుండిగాని విశాఖపట్నానికి విమానాలు చేరలేదు.

ఏడాక్ జిలాంతర్గామి 'ఘాజీ' ధ్వంసం

మన నౌకాదళ సమయోచిత చర్యతో శత్రుబలాల కుతంత్రాల భగ్నం

విశాఖపట్నం, డిసెంబర్ 9 (యు.ఎన్.ఐ.)

తూర్పు తీరానికి ఆవలివైపు రాత్రి పరికిస్తూ నిశ్శబ్దంగా ప్రధాని ఇందిరాగాంధీ రేడియోలో పఠించిన ప్రసంగంలో 'ఘాజీ' అనే పాకిస్తానీ జలాంతర్గామిని నౌకాదళాలు ముంచివేసిన వార్త తూర్పు తీర నౌకాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ ఎస్. కృష్ణన్ నేటి మధ్యాహ్నం ఇక్కడ ప్రకటించారు

ఆనందమటవను నిర్ధారించుకోవడానికి జలాంతర్గామిని గుర్తించడానికి వ్యక్తి పడినదనీ అందుకనే ఈ విషయాన్ని ప్రకటించడానికి ఆలస్యమైనదని వైస్‌అడ్మిరల్ చెప్పారు.

పాకిస్తాన్‌కు తానుగా అమెరికాఇచ్చిన జలాంతర్గామి "ఘాజీ" అని గుర్తించారని అయన చెప్పారు

అసలు యుద్ధం ప్రారంభంకాకపూర్వమే తూర్పు తీరంలోని మన యుద్ధనౌకలన్నిటినీ ధ్వంసం చేయాలని పాకిస్తాన్ సంకల్పించినట్లు స్పష్టమైనదనీ, హార్బర్ ముఖద్వారంలోకి ఆ జలాంతర్గామి ప్రవేశించడానికి మరో కారణం లేదనీ అయన చెప్పారు.

మనదళాలు ముంచివేసిన జలాంతర్గాములలో అది రెండవది బంగాళాఖాతంలో ఈనెల 6వ తేదీన మరొకదానిని ముంచివేసారు

మూడవ తేదీ సాయంత్రమే విశాఖపట్టణానికిఅంత దేదులోకి జలాంతర్గామి అసలురావడమే "ముందుగా నిర్ధారించేస్తున్న పథకం ప్రకారం మనపై పాకిస్తాన్ దురాక్రమణకు తలపడినదనడానికి నిదర్శనం" మని వైస్‌అడ్మిరల్ చెప్పారు

మద్రాస్ తీరంలోకానీ విశాఖపట్టణం తీరంలోకానీ పాకిస్తాన్ అటువంటి దర్యాప్తు తలపడవచ్చు కనుముందే ఉపఖండపరిధులు గగనతలాన్ని కాపాడడంపట్లనే అంతర్యుద్ధతగలిన ఆ జలాంతర్గామిని ధ్వంసం చేయగలిగామని అయన చెప్పారు

సముద్రజలాలలో అడుగున మునిగిపోయి ఆ జలాంతర్గామి గురించి తెలుసుకోవడం అందచేతనే నేనున్న ఇద్దరు జాలరులకు ఒక్కొక్కరికి 100 రూపాయల చొప్పున వైస్ అడ్మిరల్ బహుమతి ప్రకటించారు

ఆ ఇద్దరు జాలరుల పేర్లు చింతపల్లి సత్యాలు చింతపల్లి అప్పయ్య

పాకిస్తాన్ పన్నాగాలను ఈ పోరాటి హార్బర్‌లో జాగ్రత్త చర్యలు గ్రహించడానికి తోడు మరికొందు పోరలను అనాడు అర్ధరాత్రికి కాస్త పూర్వం బయటకు పంపినామని వైస్ అడ్మిరల్ చెప్పారు

పాకిస్తాన్‌కు తానుగా అమెరికాఇచ్చిన జలాంతర్గామి "ఘాజీ" అని గుర్తించారని అయన చెప్పారు

అసలు యుద్ధం ప్రారంభంకాకపూర్వమే తూర్పు తీరంలోని మన యుద్ధనౌకలన్నిటినీ ధ్వంసం చేయాలని పాకిస్తాన్ సంకల్పించినట్లు స్పష్టమైనదనీ, హార్బర్ ముఖద్వారంలోకి ఆ జలాంతర్గామి ప్రవేశించడానికి మరో కారణం లేదనీ అయన చెప్పారు.

మనదళాలు ముంచివేసిన జలాంతర్గాములలో అది రెండవది బంగాళాఖాతంలో ఈనెల 6వ తేదీన మరొకదానిని ముంచివేసారు

మూడవ తేదీ సాయంత్రమే విశాఖపట్టణానికిఅంత దేదులోకి జలాంతర్గామి అసలురావడమే "ముందుగా నిర్ధారించేస్తున్న పథకం ప్రకారం మనపై పాకిస్తాన్ దురాక్రమణకు తలపడినదనడానికి నిదర్శనం" మని వైస్‌అడ్మిరల్ చెప్పారు

మద్రాస్ తీరంలోకానీ విశాఖపట్టణం తీరంలోకానీ పాకిస్తాన్ అటువంటి దర్యాప్తు తలపడవచ్చు కనుముందే ఉపఖండపరిధులు గగనతలాన్ని కాపాడడంపట్లనే అంతర్యుద్ధతగలిన ఆ జలాంతర్గామిని ధ్వంసం చేయగలిగామని అయన చెప్పారు

సముద్రజలాలలో అడుగున మునిగిపోయి ఆ జలాంతర్గామి గురించి తెలుసుకోవడం అందచేతనే నేనున్న ఇద్దరు జాలరులకు ఒక్కొక్కరికి 100 రూపాయల చొప్పున వైస్ అడ్మిరల్ బహుమతి ప్రకటించారు

ఆ ఇద్దరు జాలరుల పేర్లు: చింతపల్లి సత్యాలు చింతపల్లి అప్పయ్య

పాకిస్తాన్ పన్నాగాలను ఈ పోరాటి హార్బర్‌లో జాగ్రత్త చర్యలు గ్రహించడానికి తోడు మరికొందు పోరలను అనాడు అర్ధ

శిపణుల దాడివల్ల కరాచి రేవులోని బ్రిటిష్ నౌక సిబ్బంది మృతి

లండన్, డిసెంబర్ 9 (ఎపి)

కరాచి రేవులోని ఒక బ్రిటిష్ వర్తకనౌక విమానంనుండి ప్రయోగించిన క్షిపణుల దాడికి గురైన సంఘటనలో అందులోని ఏడుగురు సిబ్బంది మృతి చెందారు అరుగురు గాయపడినారు.

నౌకయజమాని వేడిక్కడకు విషయం వెల్లడించారు దాడికి గురైనప్పుడు నౌక లంగరువేసి ఉన్నది

దాడిచేసిన విమానాలు ఇండియావో లేక పాకిస్తాన్‌వో తెలియదని నౌక యజమాని చెప్పారు

ఢిల్లీలోని బంగ్లాదేశ్ దౌత్యకార్యాలయంపై సశస్త్రాక విష్కరణ

న్యూఢిల్లీ డిసెంబర్ 9 (పిటిఐ)

కొద్దిరోజులలోనే ఢాకా నగరం విముక్తంకాగలదని బంగ్లాదేశ్ తదనిధివర్గం నాయకుడు హుమయూన్‌రషీద్ చౌదరి నేడిక్కడ చెప్పారు

ఢాకాలోనూ "మాతృభూమి మాతృభూమి అ క్రమిత సేనల నుండి విముక్తి లభించగలదని అయన అన్నారు.

బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయం భవనానికి ధరలో ప్రారంభోత్సవంచేస్తూ అయన ఇలా అన్నారు.

బంగ్లాదేశ్‌కు విముక్తి లభించడంతోనే ముక్తివాహిని విజయించదనీ, భారతభూభాగంపై పాక్ దురాక్రమణను భారీయించడంలో భారతసైనికులతో ఈనాటి ముక్తివాహిని పశ్చిమ రంగంలో కూడా పోరాటం కొనసాగించగలదనీ రషీద్ చౌదరి ప్రకటించారు

ఆకువచ్చ, ఎడువు, బంగారు వర్ణాలుగల బంగ్లాదేశ్ త్రివర్ణ పతాకాన్ని అవిష్కరిస్తూ బంగ్లాబంధు షేక్‌ముజిబుర్ రహమాన్ విడుదలకు తమ ప్రజలు దీక్షాకంకణులై కృషిచేయగలరని ప్రకటించారు

పదవ మహాసభకు చేత్ర శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన భారత ప్రజలే బంగ్లా మూలవమన్నను గురించి పాకు టూతి తెలియచేసారనీ బంగ్లా ప్రజలు అతి క్లిష్టదినాలలో ఉన్నప్పుడు వారికి అండగా నిలిచారనీ రషీద్ చౌదరి అన్నారు భారత ప్రభుత్వానికీ ప్రజలకూ అయన బంగ్లాదేశ్ ప్రజల తరఫున నమోవాకాలు అందచేసారు.

పలువురు మంత్రులు సగర్వప్రముఖులు అనేక మంది సభకు హాజరైనారు.

రాల్ఫ్‌బంచ్ అస్వస్థత

న్యూయార్క్, డిసెంబర్ 9 (ఎపి)

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక రాజకీయ వ్యవహారాలశాఖ అధిపతి రాల్ఫ్‌బంచ్ నేడు న్యూయార్క్‌లో మృతి చెందారు

అయన వయసు 67 సంవత్సరాలు.

పాలస్తీనా వివాదంలో మధ్యవర్తిత్వం నెరపినందుకు 1950లో నోబెల్‌బహుమతి అందింది.

సియాల్‌కోట్ రంగంలో 5 పట్టణాలు కైవసం

కంటోన్మెంటుకు 16 కిలోమీటర సమీపానికి భారత దళాల చేరిక

పుంఛ్, (పశ్చిమపాకిస్తాన్) డిసెంబర్ 9 (పిటిఐ)

పశ్చిమపాకిస్తాన్‌లో ప్రధాన పట్టణ సియాల్‌కోట్ కంటోన్మెంటుకు తూర్పుదిశగా 16కిలోమీటర సమీపంలోకి భారత అగ్రగామి దళాలు చేరుకున్నాయి

అఖ్నూర్ వద్దగానున్న 176 వద్దరపు కిలోమీటర ప్రాంతాన్ని ఈనెల 6వ తేదీన దాటుగ టంలో భారత దళాలు ఆక్రమించుకున్నాయి. ఇప్పుడు సియాల్‌కోట్ ఎయిర్‌పోర్టు ఎయిర్ కమోడోర్ పి.సి. గోయల్ నాయకత్వంలో మిగ్ 19 రకం పాకిస్తాన్ విమానాన్ని కూల్చివేశారు మిగ్ 19రకం విమానాలు చైనా నిర్మించినవి ఈ పాకిస్తాన్ విమానం దాడిచేయగా తమ మిగ్ గన్‌తో గురిపెట్టి దానిని కూలి పేశారు ఆ విమానం ఎలిపే కాల్పులను లక్ష్యపెట్టకుండా పైలట్ తన గురిని తమ్మున్న కొనసాగించి ఒక యుద్ధ విమానాన్ని కాల్చివేశారు ఆ విమానాన్ని కూలగొట్టారు విమానంనుండి బయటికి దూకిన పైలట్ అ పీ కి వాడి ఆక్షేపిస్తున్నట్లు కనిపించినప్పటికీ అయనపట్ల ఎలాంటి కక్షలు అయినదీ విధిగా పాకిస్తాన్‌కు పంపివేశారు భారత ప్రభుత్వం పైలట్ పట్ల విలేకరులు పాక్ కిలోమీటర్లు ఎదిగిన కాల్పుల పట్ల

(మిగతా 2వ పేజీలో)

ఉభయ పక్షాల నష్టాలు

న్యూఢిల్లీ డిసెంబర్ 9

యుద్ధరంగంలో ఉభయ పక్షాల నష్టాలు గురించి తెలిపే లెక్కలు అన్నిటా విడివిడిగా ఇస్తున్నారు

	పాకిస్తాన్	ఇండియా
విమానాలు	93	31
టాంకులు	124	49
నౌకలు	12	—
జలాంతర్గాములు	2	—

(పాకిస్తాన్ 1165 టాంకులను నష్టపోయినట్లు అధికారులు నిన్న ప్రకటించారు అయితే తరువాత చేసిన అనంతరం ఈ సంఖ్య 124 అని తేలింది.)

పాక్ సైనిక పీడన నుండి విముక్తమైన జెస్సోర్ పిడుల్ల ప్రజల హర్షోద్రేకాలు

జెస్సోర్ (బంగ్లాదేశ్) డిసెంబర్ 9 (పిటిఐ)

పీడకులుగా పరిణమించిన పశ్చిమ పాక్ బలాల దాడులకాలం అ అమ అ అ అ కిలోమీటర్ల దూరంలో నున్న పిలాదగా ఎలుగు "బంగ్లాదేశ్" నినాదాలు చేస్తూ పుల్లో ఉప్పులు ప్రదర్శించారని ఎ.పి. వార్త సంస్థ విలేకరి తెల్పినదీ పర్యటన

పాక్ సైనిక ముప్పేటకు పెరుగుతూ కాలం పశ్చిమ దాడిచేసిన "అడుగు వారా స్వర్గం" పర్యంతం ప్రజలు బంగ్లాదేశ్ పతాకాలు ఎగురవేసి పట్టణమంతటా ఎగురవేశారు పాక్ సైనికులు మానసికంగాలతో లేక్కి మారుమూల గ్రామాలకు పారిపోయిన వేలాది స్త్రీలు తమ గృహాలకు తరిగివచ్చారు

విదేశీదళాలతో పాక్ సైనికులు ఎలాగు లేకపోయినందుగా పరిపాలిస్తూ భారత సైనికులు మంగళవారం నాడు జెస్సోర్‌లో ప్రవేశించారు

టాంకులు సాయుధ శకటాలు

(మిగతా 4వ పేజీలో)

వైజయంత టాంకు సామర్థ్యం

పుంఛ్‌యూనీ (సియాల్‌కోట్) డిసెంబర్ 9 (పిటిఐ)

ఆపరేలో నిర్మించిన మధ్యరకం వైజయంత్ టాంకు తొలిసారిగా పాకిస్తాన్‌తో యుద్ధంలో దాడిచేసినదని ఇక్కడ అఖ్నూర్ రంగంలో ముఖ్యంగా ఈ టాంకు శత్రువులకు సింహస్వప్నమైనది దీని సహాయంతో మన పదాతిదళాలు "దిక్కు నిక్" అని సైనికులు నామకరణం చేసిన ప్రాంతాన్నంతటిని 36గంటలలో వశపరచుకున్నారు

దీనిలోచేసిన రకమైన కమాండర్ నిన్న యువకుడు ఇది "బ్యాట్మాన్"గా పని చేస్తున్నదనీ సైనికులు గర్వకారణమైనదనీ అన్నారు

జాగ్రత్త చర్యగా నగరంలో మజ్లిస్ నాయకులతో సహా రాష్ట్రంలో 15 మంది నిర్బంధం

హైదరాబాద్ డిసెంబర్ 9

పట్టణ ఇత్తిహాదుల్ ముసిమీన్ నాయకులు అబులీఖాద్ ఒవైసీ సలాహుద్దీన్ ఒవైసీ, అమీర్ మిల్లత్ నాయకుడు ఖలీలుల్లా హుసేనీతోసహా పదిమందు మందిని నేడు తెల్లవారు జామున పోలీసులు అంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టు చేసారు.

ఇమాత్ ఇస్లామీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు అబ్దుల్‌రజాక్ లతీఫ్ కూడా అరెస్టయిన వారిలో ఉన్నారు

మజ్లిస్ ఇత్తిహాదుల్ ముసిమీన్‌కు చెందిన ఇస్మాయిల్ జానీకుడా అరెస్టు చేసారు నేడు అరెస్టయిన సలేహ్ సర్కిల్ గులాం గౌస్‌ఖాన్ అజాంఖాన్ మహ్మద్ ఖాన్ అబ్దుల్ రజాక్ లాయక్ అలీఖాన్ ఖాజా అబూ సయీద్‌లలో కొందరు పట్టణ ఇత్తిహాదుల్ ముస్లిమీన్‌కు చెందినవారు మరికొందరు అమీరమిలత్ ఉమాల ఇస్లామీ కి చెందినవారు

బంగ్లాదేశ్ సమస్య పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారమని దీనిలో ఇతరు లెవరూ జోక్యం చేసుకోరాదని మన దేశంలో తొలుత ప్రకటించిన నుండి ఇత్తిహాదులు ముస్లిమీన్.

నిర్బంధిల్లుగా అనుమానిస్తున్న ముగ్గురిని కిష్కిష్టపర్చాలో నిర్బంధంలోకి తీసుకున్నారనీ తర్వాతలో ఒక వ్యక్తిని అరెస్టు చేశారని పీటిఐ వార్త

డికోస్టా తల్లికి ముఖ్యమంత్రిసానుభూతి

హైదరాబాద్, డిసెంబర్ 9 (పిటిఐ)

దేశరక్షణలో అమరులయిన ఫ్లైట్ లెఫ్టినెంట్ ఆండీ డికోస్టా మాతృమూర్తి శ్రీమతి డికోస్టాను నిన్న ముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు కలుసుకొని ఆండీ డికోస్టా మృతిపట్ల తమ హార్దిక సంతాపాన్ని వ్యక్తం చేశారు

దేశ రక్షణకోసం పోరాడుతూ ఆత్మార్పణ చేసిన పైలట్ లఫ్టినెంట్ ఆండీ డికోస్టా సాహసాలను ముఖ్యమంత్రి వివరించారు ఆండీ డికోస్టా ఉన్నతశ్రేణి దేశభక్తుడని అల్లి పేరులు మనకు గర్వకారణమని తెలిపారు

పంచాంగం

శుక్రవారం, డిసెంబర్ 10

స్వస్తి శ్రీ క్రోధినామ విరోధికృత్‌నామ సంవత్సర మార్గశిర కృష్ణ నవమి. ఉదయం గం 10-40 నిం॥ వరకు తదుపరి నవమి ఉత్తర దివారాత్రములు పూర్తి తర్వాత మధ్యాహ్నం గం 12-02 నిం॥ నుండి 1-49 నిం॥ వరకు.

దినమంతయు సర్వసాధారణముగా అశుభము

ఉదయము కొత్తవ్యాపారములు ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులేవనికూ, కీలారంగనుండు వివాదములకూ, గృహవనరతయందు మార్పులకూ, బందుమిత్రులు కుండి సహాయాపేక్షకూ శుభముకాదు

మధ్యాహ్న సాయంసమయముల వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు తూములు కొనగోలు చేయుటకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులేవనికూ, బహిరంగసభలకూ శుభముకాదు

వ్యాపారరంగం:- వెండి, బంగారములు స్థాపకులు, షేర్లు ధరతగ్గును నూనెలు మూలిగింజలు, వస్త్ర, జనవనార యథాతథముగానుండును

ఆంధ్రభూమి

శుక్రవారం, 10 డిసెంబర్ 1971

అరు రోజులు గడిచాక-

సరిగ్గా క్రిందటి శుక్రవారం సాయంత్రం మన విమాన మైదానాల మీద ఒక్కుమ్మడిగా, ఏమరుపాటున బాంబులు వేయడంతో, పాకిస్తాన్ మన దేశంమీద యుద్ధం ప్రకటించింది:- దేశరక్షణకు మనం ప్రతి చర్యలు తీసుకోవలసి వచ్చింది.

యుద్ధం ప్రారంభమై నిన్నటికి అరు రోజులు గడిచాయి;- ఇంతలోనే చాలా కథ నడిచింది:- అమెరికా చేతుల్లో కీలుబొమ్మలుగా తయారైన భద్రతామండలీ, ఐక్యరాజ్యసమితీ, అమెరికా ఎలా దారం లాగితే అలా గెంతులు వేశాయి:- సోవియట్ రష్యావంటి అగ్రరాజ్యం ఎంతగా హెచ్చరించినా, వివేకాన్ని ప్రబోధించినా, రెండు సంస్థలూ స్వయం వ్యక్తిత్వం లేకండా ప్రవర్తించాయి:- సంస్థలు అనగా సభ్యత్వ దేశాలు:- అసభ్య విధానాలనే మొండిగా అనుసరించాయి.

మంచిది:- వాళ్ల వైఖరులను మార్చగలిగే శక్తి మనకులేదు:- ఇంతవరకూ ఐక్యరాజ్యసమితి చరిత్రలోనే కనీవినీ ఎరగని కొత్త సంప్రదాయాన్ని అసెంబ్లీ అధ్యక్షుడు ప్రవేశపెట్టారు. ఆయాదేశాల ప్రతినిధులు ఒక్కొక్కరూ తీర్మానంమీద పది నిముషాలకంటె ఎక్కువ సేపు ప్రసంగించరాదని రూలింగ్ యిచ్చారు.- అక్కడికక్కడే, అప్పటికప్పుడే, తీర్మానంమీద చర్చ ముగిసి, వోటింగు పూర్తి కావాలన్నారు.

సమితి సమావేశాలలో గంటలూ, రోజులూ, తరబడినభ్యులు ప్రసంగించడం పాతిక సంవత్సరాల నుండి వస్తున్న సంప్రదాయం;- అందరూ వినియోగించుకుంటున్న సదుపాయం.- ఒక్కసారి హఠాత్‌గా పది నిముషాల రేషనింగ్ విధించడంలో ఉద్దేశమేమిటి?

అది కేవలం దురుద్దేశమేనని వాళ్ళకూ తెలుసును:- ఎలాగైనా సరే మనకు హాని కలిగించాలని సంకల్పించారు;- అధ్యక్షుడు శ్రీ ఆదమ్ మాలిక్ [ఇండొనీషియా దౌత్యరంగ ప్రముఖుడు, రాజకీయ నాయకుడు] యింకొంచెం ధైర్యం తెచ్చుకుని, పది నిముషాల ప్రసంగాలను సైతం నిషేధిస్తే చాలా బాగుండేది.

సమస్య అందరికీ తెలుసును గనుక, ప్రసంగాలతో నిమిత్తం లేదనీ, తీర్మానపాఠాన్ని ఓసారి స్థూలంగా చదివేసి, వెన్వెంటనే వోటు చెయ్యాలని రూలింగ్ యిస్తే యింకా ప్రశస్తంగా ఉండేది;- అప్పటికే 104 దేశాల ప్రతినిధులు కళ్ళు, చెవులూ, మూసుకున్నారు.- బధిరత్వాన్నీ అంధత్వాన్నీ పరిచాక మూగవాళ్లుగా వ్యవహరిస్తే యింకా గొప్పగా రాణించి కీర్తి సంపాదించుకునేవాళ్లు.

మనకు ఆర్థికసహాయాన్ని తక్షణంనిలివివేసిందిఅమెరికా.- నిక్సన్‌గారికి ధన్యవాదాలు;- ఆయన అడుగుజాడల్లో నడవాలని పశ్చిమ జర్మనీ పరిపాలకులు కూడా నిశ్చయించుకున్నారు:- ఆర్థిక సహాయాన్ని "బంద్" చేసినట్లు ప్రకటించారు;- జపాన్ ప్రభుత్వం కూడా అమెరికా లోకపట్టుకుని నడుస్తానని తెలియచేసింది:- వాళ్లకు మన ఆశీర్వాదాలు;- తక్షిణ వేషధారి స్నేహితులు కూడా త్వరగా రంగులు తుడిచేసుకుని, నిజస్వరూపాన్ని త్వరగా బైటపెడితే వారికీ మనకూ మనస్సు హాయిగా ఉంటుంది.

దురాక్రమణ మనమే ప్రారంభించామని కనీస సంస్కారం కూడా లోపించిన ప్రెసిడెంట్ నిక్సన్‌గారు అభాండం వేస్తున్నారు;- "వాయిస్ ఆఫ్ అమెరికా" రేడియోను అమాంతం "రేడియో పాకిస్తాన్"కు "అనుబంధ" కేంద్రంగా మార్చివేశారు.

సరిగ్గా క్రిందటి శుక్రవారం సాయంత్రం పాకిస్తాన్ విమానాలు మనల్ని వెన్నుపోటు పొడవడానికి ప్రయత్నించాయి:- బుద్ధిలేని చర్య బెడిసికొట్టింది.

అంతమాత్రాన పాకిస్తాన్ దేశమే దురాక్రమణ ప్రారంభించినట్లు రుజువు కాలేదంటున్నారు శ్రీమాన్ నిక్సన్.

సరే మంచిది;- కేంద్ర ప్రభుత్వం నిన్ననే ఒక వార్త విడుదల చేసింది:- కడచిన శుక్రవారం అర్ధరాత్రి దాటిన యిరవై నిముషాలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు భారతజాతి నుద్దేశించి రేడియోలో ప్రసంగించారు.

ప్రసంగానికి కొన్ని నిముషాలముందు-కేవలం నిముషాలంటే నిముషాలు— విశాఖపట్నం హార్బర్ ముఖద్వారంలో సముద్రం అడుగున ఒక జలాంతర్గామి మాటువేసిందని తెలుసుకున్న మన నౌకాదళంవారు వెంటనే దాన్ని పేల్చి, తుత్తునియలు చేసి ముంచివేశారు: సంఘటన గత శుక్రవారం అర్ధరాత్రి జరిగింది;- ఇటు ప్రధాని శ్రీమతి గాంధీగారు రేడియోలో ప్రసంగించడానికి సన్నద్ధమవుతూంటే అటు జలాంతర్గామి విశాఖ హార్బరు ముఖద్వారం దగ్గిర తారట్లాడుతోంది.

అది పాకిస్తాన్ జలాంతర్గామి;- ఆ సాయంత్రానికే అక్కడుంది;- ఇంకొక్క రెండు నిముషాలు ఆలస్యం జరిగితే, హార్బరులో మన నౌకాదళం నౌకలన్నింటినీ పేల్చివేసేది;- మన నౌకాదళం అధికారులూ, సిబ్బందీ, రెప్పవాల్చకండా నిమా వెయ్యకపోతే ఏమయేది:- నీచాతినీచ ప్రవర్తన దగా, మోసం. పిరికిపందలవలె సర్వదా దొంగదాటుగా ప్రవేశించడం ఇవన్నీ పాకిస్తానీయుల సహజ గుణాలని మన నౌకాదళాధివతులకు క్షుణ్ణంగా తెలుసును;- అప్రమత్తముగా ఉన్నారు:- ప్రమాదాన్ని నివారించారు:- వారి అనన్య ప్రతిభకు దేశం జోహార్లర్పిస్తున్నది.- సముద్రం అడుగున ఏదో తిరుగుతున్నదని మొదట అక్కడి జాలర్లు పసిగట్టారట;- అనుమానం వేసిన వెంటనే నౌకాదళం అధికారులకు తెలియచేశారు.

సరే జలాంతర్గామి శివ లేదీ సాయంత్రమే అక్కడ ప్రవేశించిందంటే పాకిస్తాన్ పెద్ద కుట్ర పన్నిందనడానికి యింకా నిదర్శనం కావాలా?- నిక్సన్‌గారు ఇప్పటికైనా అంగీకరిస్తారా?

అంగీకరిస్తే ఆయన శ్రీమాన్ నిక్సన్ ఎలా అవుతాడు? ఆయనకు ఆయనే సాటి.

అరు రోజుల పోరాటం తరవాత నిన్న సాయంత్రానికి పరిస్థితి ఎలా ఉంది?

బాంగ్లాదేశంలో మన సైన్యాలు అతిస్వల్ప వ్యవధిలో అద్భుత విజయాలు సాధిస్తున్నాయి.- బాంగ్లా సంపూర్ణ విమోచనం రెండు మూడు రోజుల్లో పూర్తి కావచ్చును:- మూడు దిశలనుండి ఢాకా నగరాన్ని సమీపిస్తున్నాయి:- అతి చేరువలో ఉన్నట్లు తెలుస్తున్నా, పాక్ ముష్కర సైనికులు గండక తైరలో యిరుక్కున్నా, రహదార్ల సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలి కనుక కొంచెం ఆలస్యమవుతున్నది.- అడుగడుగునా చిన్నవీ, పెద్దవీ, నదీనదాలు, జలమార్గాలు:- బోలెడన్ని ఉన్నాయి;- వంతెనలు ధ్వంసమైనాయి కదా:- సైన్యం ముందుకు సాగుతూంటే, మిలిటరీ ఇంజనీర్లు వంతెనలు నిర్మిస్తూండాలి;- సైనికులనూ, శకటాలనూ, ఆయుధాలనూ, మందుగుండుసామగ్రినీ, నదులూ, కాలువలూ దాటించాలికదా:- దారిపొడుగునా ప్రవాహజలాలే ఎదురౌతాయి. అక్కడి భౌగోళిక పరిస్థితి అలాంటిది:- అదొక్కటేకాదు:- ముక్తివాహిని వెంటరాగా మన సైన్యాలు జాగ్రత్తగా ముందడుగు వేస్తున్నాయి:- రహదార్లకు, పంటపొలాలకు, భవనాలకు, వేటికీ నష్టం కలిగించరాదు:- బాంగ్లాదేశం యిప్పటికే యించుమించు సర్వస్వాన్నీ కోల్పోయింది:- ఉన్నవాటిని పదిలపర్చాలి.

పశ్చిమరంగంలో భీషణపోరాటం కొనసాగుతున్నది:- మన సైనికులు అద్భుతవిజయాలు సాధించారు:- వారి పరాక్రమం సాటిలేనిది:- కాని, తక్కువ జననష్టంతో ఎక్కువ విజయాన్ని సాధించడానికి మన దళాయిలు ప్రయత్నిస్తున్నారు:- సైనికులు మన అమూల్య సంపద:- ఒకేసమయంలో అనేక బిందువులదగ్గిర పోరాటం జరుగుతుంది:- వ్యూహాన్ననుసరించి కొన్నిచోట్ల వెనక్కుతగ్గి, భౌగోళికముగా అనువైన ప్రదేశాన్ని ఎంచుకోవలసిన అగత్యం వస్తుంది;- కొన్నిచోట్ల ఓటమి సంభవిస్తుంది:- ఇవన్నీ తప్పవు:- మొత్తం పరిస్థితిని సమగ్రంగా ఆకలించుకోవాలి.

పాక్ యుద్ధవిమానాలు నిన్నటినుండి ఉధృతముగా మన సివిల్ విమానాశ్రయాలమీద దాడులు ప్రారంభించాయి:- కొత్త ప్రమాదాన్ని ఎదుర్కోవాలి:- పాక్‌ముష్కరులకు యిదిఅఖరుజూదము:- పూర్తిగా మతి భ్రమించిన రాక్షసులవలె ప్రవర్తిస్తున్నారు.

పశ్చిమరంగంలో దీర్ఘపోరాటానికి దేశప్రజలు సిద్ధంగా ఉండాలి. ప్రజలత్యాగం ఎంతో అవసరం:- వర్తక వ్యాపార వర్గాలలో యింకా వివేకం రాలేదు.

లోక్‌సభలో రక్షణ మంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ప్రకటన చేశారు

ఈనెల 8వ తేదీనాటి రాత్రి విశాఖపట్నం నౌకాశ్రయ స్థావరానికి సమీపంలో మన జలాలు ముట్టడించిన జలాంతర్గామి పాకిస్తానికుగల జలాంతర్గాములన్నిటిలోకి పెద్దదైన "ఘాజీ" అని ధ్రువపడినదని శ్రీ జగజీవన్‌రామ్ తెలిపారు

పోరాటంలో మహోజ్వల సాహసత్వం ప్రదర్శిస్తున్నందుకు మన సాయుధదళాలకు పార్లమెంటు భారత ప్రజల తరఫున వందనాలను ఆయన ప్రకటించగా సభ్యులు హర్షధ్వానాలు చేశారు

పాక్ లక్ష్యాల వైఫల్యం

ప్రస్తుత యుద్ధం ఆరంభమైన పిమ్మట రక్షణ మంత్రి యుద్ధగతిపై సభలో ప్రకటన చేయడానికిది మూడవ సందర్భం. సభ్యులు హర్షధ్వానాలు చేస్తుండగా ఆయన తన ప్రసంగారంభంలో ఈలా అన్నారు "ముందుగా వేసుకొన్న పథకం ప్రకారం డిసెంబర్ 3వ తేదీనాడు పాకిస్తాన్ మన విమానాశ్రయాలు పదాతి దళాలపై దాడి ప్రారంభించినప్పుడు ఆశించిన లక్ష్యాలను సాధించడంలో పాకిస్తాన్ విఫలమైనదని చెప్పగల స్థితిలో ఉన్నాను"

బంగ్లాదేశ్ ప్రజలపై సాగినూ వచ్చిన యుద్ధాన్ని ఆ నాటి సాయంత్రం భారతదేశంపైనే సంపూర్ణయుద్ధంగా పాకిస్తాన్ మార్చివేసింది పాక్ ప్రణాళిక సేనలను సర్దుబాటుచేయడానికై భారత సేనలు బంగ్లాదేశ్‌లోనికి అన్ని వైపుల నుండి ప్రవేశించినవి

సంయుక్తినాయకత్వంక్రింద భారతబంగ్లాబలాలపోరాటం

ముక్తివాహిని బలాలతో సంబంధాలు ఏర్పరచుకొన్నాము భారత సైన్యాలు బంగ్లాదేశ్ బలాలు సంఘటితంగానే కాక "సంయుక్త నాయకత్వం కింద" పోరాడుతూ బంగ్లాదేశ్‌లో విస్తృత ప్రాంతాలను విముక్తిచేశాయని ఆయన పేర్కొన్నారు

విముక్త ప్రాంతాలనుండి ప్రజాలతో బయటపడిన పాక్‌బలాలు ఇప్పుడు బంగ్లాదేశ్ పశ్చిమ మండలంలోని బారిసాల్‌లోను తూర్పుమండలంలోని నారాయణ్‌గంజ్‌లోను గుమికూడుతున్నాయి భూ,వాయు సముద్ర మార్గాలన్నిటిని మన బలాలు దిగ్బంధం కావించాయనీ తన్నింపుకొనే మార్గంలేకనే అంధుబేతలాంగిపోవలసిందిగా పాక్ సైనికులకు మన ప్రధాన సైన్యాధికారి హెచ్చరికచేసిన విషయం రక్షణమంత్రి ఉదహరించారు.

బంగ్లాదేశ్‌లో పాక్ విమాన బలం తుడిచివేత

మన తూర్పు మండలమానికబలాలు పాకిస్తాన్ విమాన బలాల్ని పూర్తిగా నిర్మూలించాయి బంగ్లాదేశ్ కేవలాన్నిటిలోకి ప్రవేశదారులను మన నౌకాదళం పూర్తిగా పహరా కాస్తున్నాయని ఆయన అన్నారు

జమ్ము కాశ్మీర్ సంబంధ రంగంలో మన పవిత్ర భూభాగంపై యుద్ధం జరిగే అవకాశం లేకుండాచేయడం మన భద్రతకు ముప్పు కలిగించగల పాకిస్తాన్ సైనిక చౌకీలను నిర్మూలించడమే మన లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు

పూంచ్‌రంగంలో శత్రువు పదే పదే దాడులు జరిపినా లాభం లేకపోయింది అంతర్జాతీయ సరిహద్దు పొంత లోని నాలుగు ప్రధానమైన పాక్ చౌకీలను మన బలాలు ఆక్రమించాయి మన చౌకీలపై శత్రువులు శరమ్ను కాల్పులుకొనసాగుతూనే ఉన్నాయి మన సైనిక శిబిరాలకు లోతట్టుగా నిర్వహణ చర్యలకై నిర్వహణకారిణిసమకూర్చేందానికి పాకిస్తాన్ చేసిన యత్నాలను మన బలాలు భగ్నం చేసినవి

చాంబ్ వద్ద మనబలాల తీవ్ర ప్రతిఘటన

చాంబ్ రంగంలో గత 48 గంటలుగా పోరాటంలో స్థిరత ఏర్పడింది అయన అన్నారు చాంబ్ ప్రాంతంలోని మన స్థానాలపై పాకిస్తానీ సైనికులు పెద్ద ఎత్తున దాడి జరిపారు నెత్తిక వర్తిస్తులు పలు కలిగిన బ్యాటరీలన్నిటిని తరలించి 72 గంటలసేపుమన్నారు. తాదివినప్పటికి తీరాన దృఢంగా నిలచిన అనంతరం, తూర్పుతీరానికి మనబలాలు తిరిగి వచ్చినవి. మన రక్షణ శ్రేణులపై పాక్ బలాలు జరిపిన బీకరమైన దాడిని మన బలాలు తిప్పికొట్టినవి సరిహద్దుదాటి సాంబా ప్రాంతంలో సిసిఫాకోర్‌గడ్ ప్రాంతంలోనికి చొచ్చుకుపోవడానికి మన బలాలు దాడులు కొనసాగిస్తున్నాయి

రాజస్థాన్‌లో ప్రవేశించిన పాక్‌దళాల తుడిచివేత

రాజస్థాన్‌లోని రామ్‌గడ్ పరిసరాలలో పాకిస్తానీ సాయుధ కవచ శకటాలతో దాడి చేయడానికి మన బలాలు దానిని పూర్తిగా నిర్మూలించాయి అందులో ఇంకా మిగిలిన్న పాక్ బలాన్ని నిశ్శేషంగా నిర్మూలించడం జరుగుతున్నది. అని ఆయన అన్నారు

బార్మర్ రంగంలో మన బలాలు తురింతగా ముందుకు పురోగమించి బికరచాచీవిశాలనాశయాన్ని యాలు పాంచాయి నయాబజార్ పట్టణ రక్షణ శ్రేణులతో మన బలాలు బారసీలాయి బార్మర్ నుండి నయాబజార్ వరకు గంగాలెలు మార్గాన్ని మన సైనిక కాంటీర్లు పరస్పరతులుచేసి రాకపోకలకు యోగ్యం చేసారు శత్రు దూళాగంలోని మన అగ్రగామి బలాలకు ఆదేశాలు మార్గం మీదుగానే ఉన్నప్పుడు సరిహద్దులు అందుతున్నాయి ఈ రంగంలో పోరాటం చివరిదశలోనే సాగినా, పెద్ద ఎత్తున టాంకులను ప్రవేశపెట్టడం జరగలేదు

రక్షణ మంత్రి ప్రకటనలో ఇంకా యీ క్రింది వివరాలున్నాయి:

ఈ యుద్ధంలో పాకిస్తాన్ మూడు యుద్ధనౌకలను మాత్రమే సహా రెండుజలాంతర్గాములను కోల్పోయింది గనిబోట్లను నష్టపరిచినది భారత నౌకాదళానికి కలిగిన నష్టం కలగలేదు

పగటిపూట మన విమానాశ్రయాలు తదితర స్థావరాలపై విమానదాడులు జరపడానికి పాకిస్తాన్ వైమానికబలం గత రెండు రోజులుగా ప్రయత్నిస్తుంది రాత్రివేళల్లో మాత్రం మన విమానాశ్రయాలపై శత్రుదాడులు జరుగుతున్నాయి, మన విమానాశ్రయాలకు నష్టం కలగలేదు

అయితే మన విమానాలు తూర్పు పశ్చిమ యుద్ధరంగాలు రెండింటిలో కూడా శత్రువుకు చెందిన విమానాశ్రయాలు, తదితర స్థానాలు రైల్వేస్టేషన్లు సైనిక శ్రేణులు కమ్యూనికేషన్లపై దాడులు కొనసాగిస్తున్నాయి

మన విమానదాడులవల్ల పాక్ విమానాశ్రయాల ధ్వంసం కావడమేకాక వారి పదాతి దళాల రక్షణ ఏర్పాట్లు, టాంకులు తీవ్ర నష్టానికి గురి అయినవి. పాకిస్తాన్ ఇంతవరకు 78 విమానాలను నష్టపరిచగా మనవైపు 31 మాత్రమే.

బంగ్లాదేశ్‌లోని విముక్త ప్రాంతాలు పలు కష్టాలుతీరినవన్న సంతృప్తితో నిబ్బరుడనూ మన బలాలకు హర్షోత్సాహాలతో స్వాగతమిస్తున్నారు

భారతదేశం ఈ విమానాశ్రయంపై దాడి

భారత దేశం ఈ విమానాశ్రయంపై దాడి చేయకుండా ఆగిపోయినదని అయితే సైనిక యంత్రాంగానికి సరఫరాలను తప్పే విమానాలను ఇక్కడ దించి వుంటే వుండవచ్చునూ ఉండకోవాలదని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

పాకిస్తానీకు సరఫరాలు తీసుకువస్తున్న కొన్నిరకాల విమానాలు కరాచీలోని పౌరవిమానాశ్రయంలో దిగుతున్నట్లు మన దేశానికి సమాచారం అందినదని అధికార ప్రతినిధి తెలియజేశారు

ఒక పక్షపు యూరోపియన్ దేశంలోని విశ్వసనీయ వర్గాలద్వారా ఈ సమాచారం అందినదని ఆయన వివరించారు

ఏదేశాన్ని ఉద్దేశించి ఈ హెచ్చరిక చేసారు అని ఒక విలేకరి ప్రశ్నించగా "అలాంటివర్గాలుపూనుకొన్న ఏదేశానికైనా ఉండవచ్చు వదిలేస్తుంది" అయన అనిపారు

సూర్యాపేటలో ఆస్తికోపన్యాసములు

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట, డిసెంబర్ 9

సూర్యాపేట స్థానిక గ్రంథాలయ భవనంలో శ్రీ కాకిబాట కామేశ్వర్‌రావు పురాణేతిహాసములలోని పరిహాస్యాలు మట్టుములపై సమాన ఆస్తికోపన్యాసములు నిర్వహిస్తున్నారు పలువురు సంఖ్యలో రాత్రి 7 గంటలనుండి 8-30 గంటల వరకు తారి ఉపన్యాసములను వింటున్నారు ఈ కార్యక్రమానికి శ్రీ సి పెంటా రెడ్డి అధ్యక్షత వహిస్తున్నారు

కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి 37 లక్షల కేటాయింపు

అదనపు ద్రవ్య వినియోగ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ డిసెంబర్ 9 (యు ఎన్ ఐ)

ఆయా రాష్ట్రాలలో నిర్మించవలసిన రైల్వే లైన్లను గురించి వివరాలను తెలపవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరగా ఒక రెండు రాష్ట్రాలు మాత్రమే అట్టి వివరాలను అందచేసినట్లు రైల్వే మంత్రి శ్రీ హనుమంతయ్య నేడు లోక్‌సభలో తెలిపారు

ద్రవ్యవినియోగ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ రైల్వే బడ్జెట్‌లోని 40 కోట్ల రూపాయలకు కాంట్రాక్టు పట్టకముందే త్వరలో రాష్ట్రాలు తమ అవసరాలను తెలపాలని గతవారం తిరిగి వారాలని శ్రీ హనుమంతయ్య పేర్కొన్నారు రైల్వే లైన్ల నిర్మాణానికి అయ్యేఖర్చులో 50 శాతాన్ని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు భరించవలసి ఉంటుందని ఈ నియమాన్ని సడలించే అవకాశంలేదని రైల్వే మంత్రి అన్నారు

ఒక తూర్పు ప్రాంతంలో మినహా మిగతా నగరాలన్నింటినీ రైళ్ళు రాకపోకలు జరుగుతున్నాయని తూర్పు ప్రాంతంలో కూడా నలభైరెండు నుండి అరవై శాతం మేరకు రైళ్ళు వేళ తప్పకుండానేవస్తున్నాయని పశ్చిమ దేశంలో 90 శాతం మేరకు వేళ తప్పకుండా రైళ్ళు వస్తున్నాయని రైల్వే మంత్రి తెలిపారు

కొత్త లైన్లను వేయడానికి పాతలైన్ల మరమ్మతుకు 37 లక్షల 7 వేల రూపాయలను వినియోగించే ఈ బిల్లును సభ తర్వాత ఆమోదించింది

రైళ్ళ రాకపోకలలో జాప్యం జరుగడానికి ప్రధాన కారణం ఆలస్యం గొలుసును లాగడం రైల్వేలకు వ్యతిరేకంగా నేరాలు జరుగుతున్నవని దీని నివారణకేవలం రైల్వే సిబ్బందిదేనని శ్రీ హనుమంతయ్య తెలిపారు

వసతి, వాంతి లేక నైవరం కార్మిక సంఘాలతో తాము చర్చలు జరిపి అవి సరికి పాల్పడిన సిబ్బంది వివరాలమేరకు ఇతర రైల్వే వివరాలను పరిష్కరించుతామని ఆయన అన్నారు

నెల్లూరులో కళాశాల విద్యార్థుల ఊరేగింపు

నెల్లూరు, డిసెంబర్ (పి టి ఐ)

ఇక్కడి కళాశాల విద్యార్థులు దాదాపు నాలుగువేలమంది పెద ఊరేగింపుతీశారు బంగ్లాదేశ్ యాహ్యాఖాన్ డౌన్‌డౌన్ అని నినాదాలు చేశారు

వి ఆర్ కళాశాలవద్ద యాహ్యాఖాన్ దిష్టిబొమ్మను తగులబెట్టారు పాక్ దురాక్రమణకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

"బంగ్లాదేశ్‌ను కొన్ని సోషలిస్టు దేశాలు గుర్తించే సూచన"

దండావతే ఆశాభావం

బొంబాయి, డిసెంబర్ 9 (యుఎన్ఐ)

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని కొన్ని సోషలిస్టు దేశాలు గుర్తించవచ్చునని సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దండావతే నేడు ఇక్కడ సూచనప్రాయంగాచెప్పారు.

భారతదేశం గుర్తిస్తే తాము కూడా గుర్తించగలమని జనవరి తాను పర్యటించిన సందర్భంలో కొన్ని సోషలిస్టు దేశాల నాయకులు చెప్పారని ఇప్పుడు భారత ప్రభుత్వం గుర్తించినది కాబట్టి వారుకూడా త్వరలో అటువంటిపనే చేయగలరని ఆశిస్తున్నానని ఆయన చెప్పారు

సోషలిస్టు పార్టీలు అధికారంలోకి వస్తేనే, నార్వే పశ్చిమ జర్మనీ మొదలైన దేశాల నాయకులకు తాము లేఖలు వ్రాసినట్లు ఆయన చెప్పారు.

కిరసనాయిలు సక్రమ సరఫరాకై రేషనింగ్

రాష్ట్రాలకు కేంద్ర ఆదేశాలు

న్యూఢిల్లీ డిసెంబర్ 9 (పిటిఐ)

పీలేనంత ఎక్కువ ప్రాంతంలో నిజమైన వినియోగదారులకు సులభంగా అందుబాటులో ఉండడానికి వీలుగా కిరసనాయిల్ అమ్మకంపై కంట్రోల్ విధించాలని కేంద్ర ఆహారశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

పెట్రోలియం రసాయన పదార్థాలశాఖ మంత్రి లోకసభలో పై వివరాలను వెల్లడించారు

కిరసనాయిలను ఎక్కువ ధరకు విక్రయించేవారు దేశరక్షణ నిబంధనలకింద శిక్షార్హులని మంత్రి చెప్పారు

కిరసనాయిలు పుష్కలంగా ఉందని వదంతులు అందోళనచెందనక్కరలేదని మంత్రి అన్నారు

ఢిల్లీ పాలనా మండలి ఇదివరకే కిరసనాయిలపై కంట్రోలు విధించింది

ఐఓసి రిటైలర్లు చేస్తేరు వీధులకు వెళ్ళి నేరుగా వినియోగదారులకు అందజేస్తున్నది -

గ్రామీణ ప్రాంతాలలో బాక్ దుకాణాల ద్వారా కిరసనాయిలు అమ్మకానికి చర్యలు తీసుకోవాలనికూడా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు

డిసెంబర్ 3న పాకిస్తాన్ మనదేశంమీద దాడి జరిపినవెంటనే కిరసనాయిలు సమృద్ధిగా ఉందని ఆందోళన అనవసరమని రాష్ట్రాలకు హామీ ఇచ్చినదని అయినా కిరసనాయిలు సరఫరా కావడంలేదనికొరత ఏర్పాటులు వస్తున్నాయని అడుగుతేవని గ అడుగులవరకూడాని ఆదేశాలు వెళ్లామని కేంద్ర మంత్రి లోకసభలో ప్రకటించారు

సియాల్‌కోట్ రంగం

(1వ పేజీ తరువాయి)

మంటలు రగిలి ఎగులబడుతున్నై పెక్కు పాకిస్తాన్ గ్రామాలను చూచారు పశ్చిమ పాకిస్తాన్‌లోని సియాల్‌కోట్ విభాగంలో నరపోర్టుకు సమీపమైన చూచిన ఫక్షియాన్ పట్టణం ఉన్నది ఈ పట్టణం నుండి పలాయనమైన పాక్ సైనికులు వదలివేసిన మందుగుండు సామగ్రి పెద్ద మొత్తంలో భారత దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ప్రాంతంలో పాక్ సైనికులు భారత దళాలతో గట్టిగా తలపడలేదు స్వల్ప మాత్రపు పోరాటంతోనే వెన్నిచ్చి పారిపోయారు పాక్ విమానాలు మాత్రం దాడులు జరిపాయి అని వేసిన బాంబులు చాలా భాగం గురితప్పి దూరాన ఎరలో పడినవి అందువల్ల మన బలాలకు కలిగిన నష్టం స్వల్పం కొన్ని నెలలతరబడి ఈ ప్రాంతంలో పాక్ సైనికులు యుద్ధసన్నాహాలు చేశారు కందకాలను తవ్వారు బంకర్లను పిల్‌బాక్స్‌లను నిర్మించుకున్నారు చాలా స్థలాలలో మందు గనులను నాటారు.

భారతసైనిక దళాలకు ఈ ప్రాంతాన్ని ఆక్రమించడంలో పరిమితంగా మాత్రమే విమానదళం శతఘ్నిదళాల సహాయాన్ని తీసుకోవలసి వచ్చింది.

ఫక్షియాన్ పట్టణంలోని 60 సంవత్సరాల వృద్ధురాలు ప్రతినిధులతో మాట్లాడుతూ భారత సైన్యం కాల్పులను ప్రారంభించగానే పాకిస్తాన్ సైనికులు వెనక్కు తిరిగి చూడకుండా పారిపోసాగారని చెప్పినది. వృద్ధురాలుకావున తనను వదలి పెట్టారని భారత సైనికులు గత మూడు రోజులుగా ఆహార పదార్థాలను ఇతర అవసరాలను ఇచ్చి తనను బాగా చూస్తున్నారని ఆమె తెలిపింది

శ్రీనగర్-లే రోడ్డులో తొమ్మిది పాక్ చౌకీలు మనదళాల కైవసం

శ్రీనగర్, డిసెంబర్ 9(యు ఎన్.ఐ)

జమ్మూ-కాశ్మీర్‌లోని కార్గిల్ మండలంలో శ్రీనగర్-లేరోడ్డుకు ఎగువగా కొండపై తొమ్మిది పాకిస్తానీ చౌకీలను భారత దళాలు వశపరచుకున్నాయని దళాధిపతి లెఫ్టినెంట్ జనరల్ నర్వాజ్‌సింగ్ నేడిక్కడ విలేకరులతో చెప్పారు

ఆ ప్రదేశంలో పోరాటం యింకా కొనసాగుతున్నదని ఆయన తెలిపారు

మన సైనికులు స్వాధీనపరచుకున్న చౌకీలకు కమ్యూనికేషన్ సౌకర్యాలు దృష్ట్యా విశేష ప్రాముఖ్యంకన్నది.

1965 సంవత్సరపు యుద్ధంలో కూడా యీ కొండ భారతదళాల వశమైనది. అయితే తాష్కెంట్ ఒప్పందం ఫలితంగా దానిని పాకిస్తాన్‌కు తిరిగి యిచ్చారు.

జమ్మూ-కాశ్మీర్‌లో పోరాటానికి సంబంధించి సమగ్ర పరిస్థితిని తెలియచేసేగా, శత్రుసైనికులకు యుద్ధవిరమణరేఖ దాటి రావడం సాధ్యకాలేదని జనరల్ నర్వాజ్ సింగ్ చెప్పారు.

కార్గిల్-పోరియా మండలంలో శత్రువు మునావరిదాకా తూర్పుదిశగా రావడానికి పాకిస్తానీయులేకపోయారనీ, ఆ ప్రదేశంలో మన సైనికదళాలు దుర్భేద్యంగా ఉన్నాయని ఆయన చెప్పారు

పూంచ్ వైపునుండి శత్రుప్రమాదాన్ని యిప్పుడు పూర్తిగా తుడిచిపెట్టడమైనదని జనరల్ నర్వాజ్‌సింగ్ చెప్పారు. యుద్ధం ప్రారంభమైన మొదటిరెండురోజులలో పాకిస్తానీదళాలు పెద్దఎత్తునదాడులుజరిపాయనీ కాని మన చౌకీలకు మూడువందల మీటర్ల కన్న దగ్గరకు రాలేకపోయాయనీ. పాకిస్తానీ ఏజెంట్లను గూఢచారులను తరిమివేశామని జనరల్ నర్వాజ్‌సింగ్ తెలిపారు

శాంతి సాధనకు సిరిమావో యత్నాలు

కొలంబో, డిసెంబర్ 9 (పి టి ఐ)

భారత-పాకిస్తాన్ దేశాలమధ్య శాంతి పునరుద్ధరణకుగాను ఆసియా దేశాల నాయకులమధ్య ఏకాభిప్రాయ సాధనకు కృషి చేస్తున్నట్టు శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే చెప్పారు

'లంకదీప' పత్రిక ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఇలా చెప్పారు అగ్రరాజ్యాల జోక్యం లేకుండా ఆసియా నాయకులే పరస్పరసంప్రదించుకుని శాంతి సాధనకు కృషిచేయాలని ఇందిరాగాంధీ చర్చలలో సోవియట్ అధినేత ఇచ్చిన సూచనను గూర్చి ఆమె ప్రస్తావించారు

ఆమె ఏమిచేయనున్నారో వివరించలేదు.

నేపాల్ రాజు ఆందోళన

కాట్మండు, డిసెంబర్ 9 (యు ఎన్ ఐ)

ఉభయదేశాల మధ్య సంఘర్షణ కొనసాగుతూ ఉండడంవల్ల ఆందోళన వ్యక్తం చేస్తూ రాష్ట్రపతి వి వి గిరికి పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ

దిట్టమైన కట్టుబాటులు: గానుపు (పాంతం-1



మిక్కిలి సరసమైన ధర కలిగిన డిటర్జెంటు బిల్ల

శ్రీమతిగారూ, ఇదిగో మీకోసం బోనస్!

బోనస్ నిజమైన బోనసు. బోనస్‌లో ఉతుకుడు శక్తి బాగా నిండి ఉన్నది. అందు చేత తక్కువ బోనస్, తక్కువ శ్రమతో ఎక్కువ బట్టలను అత్యంత శ్రద్ధగా, కాంతివంతముగా ఉండేటట్లు ఉతకవచ్చును. బోనస్ ఎటువంటి సీటిలోనైనా సరే అమితమైన నురుగు నిస్తుంది. ఎందుచేతనంటే బోనస్ ఉత్తమంగా ఉతికే డిటర్జెంటు—సబ్బు కాదు.

ఉత్తమ ఫలితాలకు, బట్టలను బాగా నాన పెట్టండి. ఉపయోగించిన తరువాత బోనసును పొడి ప్రదేశంలో ఉంచండి.

బట్టలను అత్యుత్తమంగా ఉతకటానికి నేడే వాడండి

బోనస్

—ప్రశస్తమైన డిటర్జెంటు

టాటా ఉత్పత్తి

దిగుమతులపై ఆధార పడటానికి ఇకస్వస్తి

అనిశ్చిత పరిస్థితి దృష్ట్యా ముందు మార్గాల పరిశీలనకు నేడు ఉన్నతస్థాయి సమావేశం

న్యూఢిల్లీ డిసెంబర్ 9 (పి టి ఐ)

అనేక అవసరాలు అమెరికా నావాయనిలువుదల, భావిఅస్థిరపరిస్థితులను దృష్టిలో పెట్టుకుని స్వయంసమృద్ధి సాధన కృషిని మరింత తీవ్రతరం చేస్తున్నారు

హంతెతక శాస్త్రవిజ్ఞాన వ్యవహారాల జాతీయమండలి సమావేశాన్ని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఏర్పాటు చేశారు

దేశంలో లభించని వనరులను, అనిశ్చితను సాధ్యమైనంత తక్కువగా వినియోగించడం దిగుమతి తేసుకునే అవకాశాలస్థానే దేశంలో అభివృద్ధిమనలాదినే వినియోగంలో పెట్టడానికగల అవకాశాలను యీ సమావేశం పరిశీలిస్తుంది.

ఎలక్ట్రానిక్ పరికరాలవంటి రంగాలలో సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉత్పత్తులను అధికంచేసుకునే కృషికూడా కొనసాగుతున్నది

పారిశ్రామిక శాస్త్రీయ వ్యవహారాల మండలికూడా తమ పరిశోధనలను కృషిని యీనూతనలక్ష్యాలకు అనుగుణంగా మార్చు చేస్తున్నది

టెలిఫోన్ ద్వారా యుద్ధ సమాచారం

హైదరాబాదు డిసెంబర్ 9

రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయానికి టెలిఫోన్ దేసి యుద్ధం పరిస్థితిని గురించి తాజాసమాచారం తెలుసుకోవచ్చు

45701 నెంబరు టెలిఫోన్ దేసి 24వ ఎక్స్‌టెన్షన్ అడిగి ఈ సమాచారం తెలుసుకోవచ్చు. ఉదయం పదిగంటలు నుండి రాత్రి తొమ్మిదిగంటలవరకు యీ వివరాలు చెబుతారు. సెంపుకోడాలలో 45072 నెంబరుకు టెలిఫోనిస్తే యీ సమాచారం తెలియచేస్తారు

భారత బంగాదేశ్‌ల మధ్య పూర్తిసహకారం

రాష్ట్రపతి వి.వి.గిరి ఆశాభావం

న్యూఢిల్లీ డిసెంబర్ 9 (పిటిఐ)

"మన ఉభయదేశాల సౌభాగ్యాభివృద్ధికి శాంతిసాధనకు" భారత, బంగ్లాదేశ్‌ల మధ్య సంపూర్ణసహకారం నెలకొనగలదని రాష్ట్రపతి శ్రీవి వి గిరి మెన్నఆశాభావం వెలిబుచ్చారు

బంగ్లాదేశ్ రిపబ్లిక్‌ను భారత ప్రభుత్వం గుర్తించిన సందర్భంగా ఆదేశపు ప్రభుత్వ అధ్యక్షునికి అభినందన పంపినది దేశానికి సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు

ఢిల్లీలో అమెరికా దౌత్య కార్యాలయంవద్ద విద్యార్థుల ప్రదర్శనలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9 (యు ఎన్ ఐ)

ఘనత భారత పాకిస్తాన్ పోరాటంలో అమెరికా భారత వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్నందుకు నిరసనగా ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థులు దాదాపు 500మంది అమెరికా రాయబార కార్యాలయంవద్ద నిన్న ప్రదర్శనలను జరిపారు

బంగ్లాదేశ్ గుర్తింపు పట్ల జర్నలిస్టుల సమాఖ్య హర్షం

లండన్, డిసెంబర్ 9 (పిటిఐ)

బంగ్లాదేశ్‌ను భారత ప్రభుత్వం గుర్తించినందుకు వర్కింగ్ జర్నలిస్టుల అఖిలభారత సమాఖ్య హర్షం ప్రకటించినది

యాహ్యాఖాన్ సైనిక ప్రభుత్వం తల్పించిన దుర్భర పరిస్థితిని త్వరితగతిన అంతమొందించడానికి బంగ్లాదేశ్ విమోచనా పోరాటాన్ని బలపరచడం స్వేచ్ఛా ప్రియులందరి కర్తవ్యమని సమాఖ్య ఒక ప్రకటనలో పేర్కొన్నది

లిబియాలోని బ్రిటిష్ పెట్రోలియం కంపెనీ జాతీయకరణ

కైరో, డిసెంబర్ 9 (రాయిటర్)

సింధుశాఖలోని మూడు ద్వీపాలను ఇరాన్ ఆక్రమించుకోడానికి బ్రిటన్ తోడ్పడినదని ఆరోపిస్తూ లిబియా తమ దేశంలోని బ్రిటిష్ పెట్రోలియమ్ కంపెనిని జాతీయంచేసినది బ్రిటిష్ బ్యాంకులలోని తన సొమ్మునంతా ఉపసంహరించుకున్నది

ఇండియాపట్ల బ్రిటిష్ లేబర్‌పార్టీ ఉప నాయకుని సానుభూతి

న్యూఢిల్లీ నుండి కెట్టివట్, డిసెంబరు 9 యుపిఐ

భారత-పాకిస్తాన్‌ల మధ్య వివాదంలో తన సానుభూతి ఏకొంతయినా భారతదేశంపైననే ఉందని బ్రిటిష్ లేబర్‌పార్టీ డిప్యూటీ నాయకుడు రాయ్ జెంకిన్స్ ఇక్కడ అన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వ హోంశాఖ మాజీ కార్యదర్శి రాయ్ జెంకిన్స్ నేడిక్కడ యేల్ విశ్వవిద్యాలయంలో హ్యూటీ ఎల్ సింప్సన్ పేర జరుగుతున్న ఉపన్యాస కార్యక్రమంలో పాలొని ప్రసంగిస్తూ ఈ వివాదానికి ఇరుదేశాలూ కారణభూతమేనని అయితే ఈ వివాదంవల్ల భారతదేశానికి అధికమైన నష్టములు ఏర్పడుతాయనీ అన్నారు.

రక్తదానానికి జనసంఘం నగర శాఖ పోత్సాహం

హైదరాబాద్ డిసెంబర్ 9

జనసంఘం నగర కార్యవర్గం గతరాత్రి శ్రీ డి రామస్వామి అధ్యక్షతన సమావేశమై బంగ్లాదేశ్‌కు భారతప్రభుత్వం గుర్తింపును అందజేయటంవల్ల హర్షాన్ని వ్యక్తంచేసింది

భద్రతామండలిలో రష్యా భారత ప్రభుత్వాన్ని పూర్తిగా సమర్థించిన సందర్భంగా రష్యాకు కృతజ్ఞతతెలియజేసూ కార్యవర్గం ఒకతీర్మానాన్ని ఆమోదించింది

యుద్ధంలో గాయపడిన భారతీయ సైనికులకు రక్తదానంచేయటానికై ముందుకు వచ్చేవారిపేర్లను నమోదుచేయటానికై ఈ నెల 12 నుండి జనసంఘ కార్యకర్తలు వాడవాడలలో తిరిగివచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలనికూడా ఈ కార్యవర్గం తీర్మానించింది

బంగ్లాదేశ్ పరిగణనపై సినీ సంగీత దర్శకుల హర్షం

బొంబాయి, డిసెంబర్ 9 (యు. ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌ను గుర్తిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకోవడాన్ని బొంబాయిలోని భారతీయ చలనచిత్ర సంగీత దర్శకుల గిల్డ్ సభ్యులు అభినందించారు.

గిల్డ్ ప్రధాన కార్యదర్శి సలిల్‌చౌధురి శ్రీమతి ఇందిరాగాంధీకి పంపిన సందేశంలో సినిసంగీత దర్శకులంతా ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారని తెలిపారు. ఈ సందేశంపై శంకర్, ఎస్ డి బర్మన్, ఆర్.డి. బర్మన్, కల్యాణ్‌జీ ఆనంద్‌జీ, లక్ష్మీకాంత్ ప్యారేలాల్, రవి, ఓ.పి. నయ్యర్, హేమంతకుమార్, కిశోర్‌కుమార్, బోనిక్‌ఓమి, సలిల్‌చౌధురి, దత్తారామ్ సంతకాలు చేశారు

ఢిల్లీలో అమెరికా దౌత్య కార్యాలయంవద్ద విద్యార్థుల ప్రదర్శనలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9 (యు ఎన్ ఐ)

ఘనత భారత పాకిస్తాన్ పోరాటంలో అమెరికా భారత వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్నందుకు నిరసనగా ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థులు దాదాపు 500మంది అమెరికా రాయబార కార్యాలయంవద్ద నిన్న ప్రదర్శనలను జరిపారు

సమాజవాది యువజన సభ నగరశాఖ రెండవ వార్షికోత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 9

సమాజవాది యువజన సభ నగరశాఖ ద్వితీయ వార్షికోత్సవం ఈనెల 11వ తేదీ ఉదయం 10-30 గంటలకు నికిందరాబాదు బూరుగు మహాదేవ్ హాలులో జరుగుతుంది

లోకసభ మాజీ సభ్యులు శ్రీ కిషన్ పట్నాయక్ ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ జి ఎం. అంజయ్య అధ్యక్షత వహిస్తారు.

డేరాబాబానానక్ ప్రాంతంలో వ్యవసాయ కార్యక్రమాలుప్రారంభం

చండీగఢ్, డిసెంబర్ 9 (పి.టి.ఐ)

గత ఆదివారంనాడు పదన్నొకనిరకదళాలు డేరాబాబానానక్ ప్రాంతంలోనానదిపక్కన తీరానగల పాకిస్తానీ సైనికదళాలను తరిమికొట్టిన అనంతరంనుండి తూర్పు తీరానగల భారతీయ వ్యవసాయదారులు తమ పొలాల సాగుపనికై త్వరితత్వరగా నాటుమళ్లు వేయటం ప్రారంభించారు.

ఈనెల 12న ఏలూరులో వేదాంత పాఠశాల ప్రారంభోత్సవం

హైదరాబాదు డిసెంబర్ 9 (పి టి ఐ)

కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య ఆశీస్సులతో ఇటీవల స్థాపించిన మండలిక వెంకటశాస్త్రి స్మారక సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి వి నరసింహారావు ఈనెల 12న ఏలూరులో "శ్రీ మండలిక వెంకటశాస్త్రి స్మారక తర్కవేదాంత పాఠశాల"కు ప్రారంభోత్సవం చేస్తారు

గత సంవత్సరం ఇదేరోజున ఆంధ్ర రాష్ట్రంలోని ప్రఖ్యాత పండితులలో ఒకరైన శ్రీ మండలిక వెంకటశాస్త్రి పరమపదించారు.

శ్రీ ఈదర వెంకట్రామయ్య పాఠశాల ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహిస్తారు

ఈ సందర్భంగా విడుదల చేసున్న సావనీర్‌ను ముఖ్యమంత్రి శ్రీ వి.వి. నరసింహారావు ఆవిష్కరిస్తారు.

చైనా పక్ష భాష్యాలపై సోవియట్ ఖండన

మాస్కో, డిసెంబర్ 9 (యు.ఎన్.ఐ)

భారత-పాకిస్తాన్ వివాదంపై సోవియట్ వైఖరిని గురించి చైనా పక్షభాష్యాలు చెపుతున్నదని సోవియట్ యూనియన్ ఆరోపించింది

ఈ విధంగా లెయడంలో చైనా పామాణ్యవాదులతో కుమ్మక్కవుతున్నదని సోవియట్ వార్తసంస్థ టాస్ పేర్కొన్నది

చైనా వ్యతిరేకులవార్తాసంస్థల నాయకుల నిజాన్ని కప్పిపుచ్చి చైనా వాళ్లకు అప్పగించారని అంటే తలియకేసింది

అంతేకాకుండా తూర్పుబెంగాల్ ప్రజలు ఇచ్చిన మద్దతును బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైనికుల హత్యాకాండను చైనా పూర్తిగా విస్మరిస్తున్నదని టాస్ వివరించింది

పాకిస్తాన్ సైనిక ముఠా క్రూర నిరంకుశ హత్యాకాండకు వ్యతిరేకంగా చైనా ఉత్పత్తి మాట కూడ మాట్లాడలేదని టాస్ విమర్శించింది

RCA

ఫొటోఫోన్

సినిమా సామాను

దేశంలోని సినిమాల

మొదటి ఎన్నిక

ఉత్పత్తిదారుల బ్రాంచ్ నుండి

నేరుగా లభించగలవు

ఫొటోఫోన్ లిమిటెడ్

దుర్గాభవన్, 5వ ఫ్లోర్,

రాష్ట్రపతి రోడ్,

సికింద్రాబాద్-3.

పెద్ద 2-బ్యాండ్ పోర్టబుల్‌ను ఎవరైనా తయారు చెయ్యగలరు

కాని అమోఘమైన రేడియో సాంకేతిక పరిజ్ఞానాన్ని అంతా ఇంత చిన్న రూపంలో మీ అరచేతిలో పెట్ట కల్గినది ఒక్క బుష్ మాత్రమే!

బుష్ బ్యాటన్

అరచేతిలో అమిరే సైజులో, 11 సె. మీ. ల ఎత్తు కల్గి, బ్యాట్రీలతో సహా 750 గ్రాముల బరువు మాత్రముంటుంది.
బ్యాండ్ స్ప్రెడ్‌కి, స్పష్టానికి స్పష్టం, ట్రాన్సిస్టరుకు ట్రాన్సిస్టరు పోల్చ దగిన ఏ 2-బ్యాండ్ పోర్టబుల్ కన్నా కూడా దాని ప్రత్యేకత దానిదే. అభివృద్ధి గాంచిన ఒక్క బుష్ సాంకేతిక పరిజ్ఞానము మాత్రమే అనేక విషయాలను అతి చిన్న రూపంలో మీ కందించ గల్గుతోంది.

అనేక విషయాలు

